



సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నాయకులు

నన్నూరు వద్ద పుట్ వే బ్రిడ్జి నిర్మాణ పనులు ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం వద్ద జాతీయ రహదారి పైన పుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నన్నూరు వద్ద చేపట్టిన పనులను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జి.రామకృష్ణ మండల కార్యదర్శి బి.నాగన్న మండల నాయకులు మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పైన ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని గత అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఈ రహదారి పైన అనేకమంది గ్రామస్తులు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని, ఈ గ్రామాన్ని ఆనుకొని లొద్దిపల్లె ,మీదివేముల, బైరాపురం, ఉయ్యాలవాడ, ఉప్పల పాడు, కలుగొట్ల, బుక్కాపురం గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి తమ పనుల నిమిత్తం వేలాదిమంది వెళుతుంటారన్నారు. వారందరూ తమ గ్రామాలకు తిరిగి వచ్చేదాకా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి ఉందని అన్నారు. ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నన్నూరు గ్రామ విద్యార్థులు వందలాది మంది హైస్కూలు రహదారి అవతల వైపు ఉండడం తో రోడ్డు దాటుతూ వస్తూ ఉండాలని, వారి తల్లిదం డ్రులు విద్యార్థులు బడి అయిపోయి ఇంటికి వచ్చేదా కా ఆందోళనతో ఉండే పరిస్థితి ఉందని అన్నారు. గతంలో అనేకసార్లు హైవే అథారిటీ , మండల తహ శీల్దార్, కలెక్టర్ , ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిం దన్నారు. అయినా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని, నిన్నటి నుండి పుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను చేపడుతున్నారన్నారు. అలాంటి బ్రిడ్జిల వల్ల ప్రజల కు విద్యార్థులకు కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేదని, పిల్లలు ఎనిమిది పది కిలోల బ్యాగులు వేసుకొని ఎక్కే పరిస్థితి లేదని వృద్ధులు మోకాళ్ళ నొప్పులతో ఎక్కే పరిస్థితి లేదన్నారు. రూ. కోటి 30 లక్షలు ఖర్చు చేసి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ఉప యోగంలేదని అన్నారు. గతంలో అనేకసార్లు చెప్పినా మళ్లీ అదే పనులను ప్రారంభించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పుట్‌వే బ్రిడ్జిలు కర్నూలులో జనరల్ హాస్పిటల్ , కొత్త బస్టాండ్ వద్ద నిర్మాణం చేపట్టారని, ఆ బ్రిడ్జిలు నిరుపయోగంగా ఉండి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయ న్నారు. ఇక్కడ నిర్మించినా అదే దుస్థితి నెలకొని ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారని అన్నారు. తక్షణమే పుట్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపివేసి హైవే పైన ప్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామస్తులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంత రం ఆర్‌ఇపి ఎల్ అధికారులకు వినతి పత్రం అందజే శారు. వారు సానుకూలంగా స్పందించి హైవే అథారి టీ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, పనులు నిలిపివేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్బుల్ జహ, మాసుం బాష, సలాంబాష, నాగరాజు, బషీర్, ఆంజనేయు లు, దానమయ్య, రాజేష్, రోశన్న, చిన్న మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సిఎం పర్యటన విజయవంతం

కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి-పత్తికొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని కార్మికశాఖ మంత్రి గుమ్మనూరుజయరాం సంబంధిత అధికారులకు సూచించారు. పత్తికొండ మండలంలో ఈనెల 30న సిఎం పర్యటిస్తున్న సందర్భంగా పత్తికొండ స్త్రీ శక్తి భవన్‌లో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఈ నెల 30న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తవుతుందని, ఆ రోజు చాలా ముఖ్యమైన రోజు అని ప్రమాణ స్వీకారం చేసిన రోజు ప్రజలలో ఎంత అభిమానంతో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యారో అదే రీతిలో ఇప్పుడు పత్తికొండ మండలంలో కూడా ప్రజలు హాజరవుతారని, అందుకు పోలీస్ అధికారులు సహకరించాలన్నారు. అన్ని మండలాల ప్రజలు సిఎం సభకు సంతోషంగా వస్తారని వారిని సభా ప్రాంగణంలోకి నేరుగా చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సభా ప్రాంగణంలో పాల్గొనే ప్రజలకు తాగునీరు, మజ్జిగ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని అదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ మాట్లాడుతూ ఇది వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి కార్యక్రమాలు ఐదు వరకు నిర్వహించి విజయవంతం చేశామన్నారు. అదే స్థాయిలో ఈ కార్యక్రమాన్ని కూడా విజవంతంగా చేసేలా అధికార యంత్రాంగం కృషి చేయాలన్నారు. విజయవంతం చేసేలా కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైన కార్యక్రమం రైతు భరోసా కార్యక్రమం అని పేర్కొన్నారు. అధికారులందరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. విజయవంతం చేయడానికి గత నాలుగు రోజుల నుండి ప్రణాళిక రూపొందించుకొని తగిన


సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్, తదితరులు

ఏర్పాట్లు చేస్తున్నామని ఈరోజు సాయంత్రంలోపు ప్రిపరేటరీ పనులు పూర్తయితాయని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బస్సులో హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణానికి వస్తారు కాబట్టి ఏవైనా తీగలు బస్సుకు అడ్డంగా ఉన్నట్టైతే వాటిని రీప్లేస్ చేయడం, లేదంటే ఎత్తు పెంచడం , వంటి చర్యలు తీసుకోవడంతో పాటు, సభా ప్రాంగణం వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా బ్యాకప్ జనరేటర్లు ఏర్పాటు చేసే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల విభజనలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ సమస్యలను గుర్తించి పరిపాలన సౌలభ్యం కోసం ఆర్‌డిఒ, డిఎస్‌పి కార్యాలయాలను కూడా ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ గ్రామాల నుండి పెద్దఎత్తున రైతులు కార్యక్రమానికి రావడానికి ఉత్సుకత చూపిస్తున్నారని వారిని సభకు తీసుకొని రావడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తదనంతరం హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణాన్ని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్యే శ్రీదేవి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్, సెబ్ ఎస్‌పి కష్ణకాంత్ పటేల్, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

అవినాష్‌రెడ్డి అనుచరుల అరాచకం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

తన తల్లి చిక్సిత నిమిత్తం కర్నూలులో అవినాష్‌రెడ్డి ఉండగా అవినాష్ అనుచరులు కర్నూలులో అరాచకం సష్టించారు. మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఎంపీ అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తారన్న వార్తల నేపథ్యంలో విశ్వభారతి హాస్పిటల్ వద్దకు చేరుకున్న అవినాష్ రెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. ఆసుపత్రి వద్ద కవరేజ్ కోసం ఉన్న మీడియా ప్రతినిధులపై దాడి చేశారు. ఆర్‌టివి ప్రతినిధితో పాటు ఇద్దరు కెమెరామెన్లు, ఆంధ్రజ్యోతి, ఈ టీవీ విలేకరులపై, సూర్య ఫోటోగ్రాఫర్ అంజిపై అవినాష్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారు. తీవ్ర దుర్భాషలాడుతూ కొట్టారు. ఆసుపత్రి వద్ద మీడియా వ్యక్తులు ఎవరు ఫోటోలు వీడియోలు తీయకుండా అవినాష్‌రెడ్డి అనుచరులతో పాటు వైసిపి నాయకులు పహారా కాశారు. ఫోటోలు తీసిన కొందరు మీడియా వ్యక్తులపై బెదిరింపులకు పాల్పడి ఫోటోలను డిలీట్ చేయించారు. అయినా పోలీసులు దాడి చేసిన వారిపైన కేసులు పెట్టలేదు. పోలీసులకు జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కడప, ఇతర జిల్లాలనుంచి వచ్చిన అవినాష్‌రెడ్డి అనుచరులు నాలుగు రోజులపాటు కర్నూలులో మకాంవేసి గాయత్రి ఎస్టేట్‌లోని పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర ఆటంకం కల్పించారు. సిబిఐని హాస్పిటల్ ఆవరణలోకి రానివ్వకుండా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అవినాష్‌రెడ్డి అనుచరులకు , అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు పోలీసులు రక్షణ కల్పించారు తప్ప వారి ఆగడాను అడ్డుకోలేక పోయారు. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తీవ్ర విమర్శలు చేశాయి. సిఐ స్థాయి పోలీస్ అధికారిని భయపెట్టినా తేలుకుట్టిన దొంగల్లా ఎందుకు ఉండి పోయారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. అవినాష్‌రెడ్డి తల్లిని ఎట్టకేలకు శుక్రవారం హైదరాబాద్‌కు తరలించడంతో కర్నూలులో హడావుడి తగ్గింది.

మండుతున్న ఎండ : మార్చి చివరి వారానికి భానుడు భగభగలాడుతూ ప్రస్తుతం నిప్పుల కొలిమి లా మారిపోయాడు. జిల్లాలో వేసవి తీవ్రత తీవ్రంగా పెరిగింది. గత వారం రోజుల నుంచి ఎండ ఉగ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఆలూరులో అత్యధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కర్నూలులో 42 డిగ్రీలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయంలో 41 డిగ్రీలు, ఆదోని, పత్తికొండలో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఎండ వేడిమితో మధ్యాహ్నం నిప్పులు కొలిమిలా ఎండ తీవ్రత కనిపిస్తోంది. మే నెలాఖరు వరకు ఎండలు ఎంత భయంకరంగా ఉంటాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ముగిసిన యువగళం..

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏప్రిల్ 13న డోన్ అసెంబ్లీ నియోజకవర్గంతో ప్రారంభమై మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంతో ముగిసింది. మొత్తం 40రోజుల పాటు జిల్లాలో పాదయాత్ర సాగింది. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 45 మండలాలు, 281 గ్రామాల మీదుగా 507 కిలో మీటర్లు పొడవున యువగళం పాదయాత్ర కొనసాగింది. జిల్లాలో 40 రోజుల పాదయాత్రలో లోకేష్కు వివిధవర్గాలు, ప్రజలనుంచి రాతపూర్వకం గా 868 వినతిపత్రాలు అందాయి. కర్నూలులో మినహా మిగిలిన 13 నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్న లోకేష్ 25 ముఖాముఖి సమావేశాలు నిర్వహించి ఆయా వర్గాల సమస్యలు తెలుసుకున్నారు. దారిడిపొడవునా లోకేషు మహిళలు, యువకులు, వద్దులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు.

ఉపాధి పరిరక్షణకు పోరు : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు ధర్నా చౌక్ ధర్నా చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీర శేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు మాట్లాడారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

ఉద్యోగులు ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈనెల 30న కర్నూలు పత్తికొండకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అక్కడ కేంద్రీకరించి ఏర్పాట్లు చేస్తున్నారు.




డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కమిటీ సభ్యుడు ఆనంద్ బాబు

బి అగ్రహారం స్మశాన సమస్య పరిష్కరించాలి: సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలోని గోనెగండ్ల మండలం, బి అగ్రహారం గ్రామంలో ఊరందరూ ఎదుర్కొంటున్న స్మశాన సమస్యపై జిల్లా వ్యాప్త ఆందోళనలకు వెళ్ళకముందే వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా రెవిన్యూ అధికారి ఎస్‌వి.నాగేశ్వరరావును కలిసి వారు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమస్య పరిశీలనలో, పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక గ్రామం మొత్తంగా స్మశానం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. 100 ఎకరాల భూమి ఉన్న భూస్వామి, అధికారుల అండతోనే ప్రభుత్వ భూమి 88 సెంట్లకు డి.పట్టా చేయించుకుని, అదే డి పట్టాను అడ్డం పెట్టుకుని రస్తా పేరుతో కోర్టుకెళ్ళి స్టే తెచ్చుకున్నాడన్నారు. తిరిగి దాన కర్ణుడు లాగా తన సొంత భూమిని మరో చోట గ్రామ స్మశానానికి ఇస్తున్నట్లు, అధికారులకు అర్జీ పెట్టి, అధికారులను మభ్యపెడుతున్నాడన్నారు. జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని స్టేను ఎత్తివేయించడంతోపాటు ప్రభుత్వ భూమినే స్మశాన స్థలం కోసం కేటాయించాలన్నారు. లేని పక్షంలో బి.అగ్రహారం గ్రామ సమస్య పరిష్కారం కోసం జిల్లా వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

పరిహారం ఇవ్వకుండా ఇల్లు కూలిస్తే సహించం : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నష్టపరిహారం ఇవ్వకుండా రోడ్డు విస్తరణ పనుల పేరుతో ఇళ్లను కూల్చివేస్తా మంటే సహించేది లేదని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి బి.గౌస్ దేశాయ్ అన్నారు. శనివారం ఆయన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ, మండల నాయకులు హుస్సేనయ్యతో కలిసి ఇళ్లను కోల్పోతున్న బాధిత కుటుంబాలను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గౌస్ దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ కర్నూలు - గుంటూరు రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా కర్నూలు నగరం నుండి గార్గేయపురం వరకు రోడ్ల విస్తరణ పనులను ఆర్ అండ్ బి అధికారులు చేపట్టారన్నారు. ఈ మేరకు రహదారి వెంట ఉన్న మిలటరీ కాలనీ, భూపాల్ నగర్, వెంకాయపల్లె, నందనపల్లి గ్రామాలకు చెందిన పలువురి ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా ఇల్లు కూల్చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితులు నిరుపేదలుగా ఉన్నారని, ఇల్లు కూల్చేస్తే కనీసం ఇల్లు కట్టుకునే స్థోమత కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అస్పష్టంగా కాకుండా రోడ్డు కోసం ఎంత స్థలం సేకరిస్తున్నా రు? ఎన్ని ఇల్లు కూలగొడుతున్నారు? ఎంత పరిహారం ఇస్తున్నారో అనే విషయాన్ని గ్రామ సభ నుంచి వారికి తెలియజేసి ఆర్ అండ్ ఆర్ ప్రకారం ప్రస్తుత మార్కెట్ ప్రకారం పరిహారం ఇవ్వాల న్నారు. లేని పక్షంలో సిపిఎంగా ఇల్లు కోల్పోయిన పేదల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో మండల నాయకులు బి.నగేష్, బి.వెంకటేష్, గ్రామ నాయకులు రామకృష్ణ, రామన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

లోకేష్ వ్యాఖ్యలు నిరాధారం : డాక్టర్ సుధాకర్


ప్రజాశక్తి-సి బెళగల్

ఇటీవల తనపై నారాలోకేష్ చేసిన ఆరోపణలు నిరాదామైనవని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ అన్నారు. నేను అవినీతి, అక్రమార్కుడనైతే మీడియాలో ఎందుకు రాయడం లేదని ప్రశ్నించారు. శనివారం ఎంపిడిఒ రాముడు సిబెళగల్ హైస్కూల్ ఆవరణలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల యువగళం యాత్రలో భూ అక్రమాలకు, ఉద్యోగాల పేర దందాకు పాల్పడినట్లు నాపై నారా లోకేష్ చేసిన వాఖ్యలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. నియోజకవర్గంలో కొత్తపల్లి బ్రిడ్జ్, గూడూరు బస్టాండ్, కోడుమూరు బస్టాండ్, సుంకేసుల రోడ్డు, కొత్తకోట రోడ్డు, గుడి లేని ఊర్లో గుడి నిర్మాణం, గూడూరులో తాగునిటీ సమస్య ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రతి పక్షాలకు మింగుడు పడడం లేదని వాపోయారు. టిడిపిలోని నాయకులకు, కార్యకర్తలకు భవిష్యత్తు లేదని రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వమె ఉంటుందని వచ్చే ఎన్నికల్లో 175కు 175 గెలిపించుకుందామని పేర్కొన్నారు. సర్పంచులు, కార్యదర్శులు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సారథిలుగా వాలంటీర్లు

ప్రజాశక్తి-తుగ్గలి

గ్రామ సచివాలయాల్లో పనిచేసే వాలంటీర్లు సచివాలయ సారథులుగా నడుస్తున్నారని జడ్‌పిటిసి పులికొండ నాయక్ అన్నారు. శనివారం మండలం పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లకు సేవా పథకాలను అందించి వారిని ఘనంగా సన్మానించారు. తుగ్గలిలో వైసిపి సేవాదళ్ జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, గిరిగేట్లలో విష్ణు వర్ధన్ రెడ్డి వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్ల పాలనలో సచివాలయం వాలంటీర్లు ద్వారా సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ఘనత వారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, సర్పంచులు లక్ష్మీదేవి, షేక్‌లడ్డు కమల్ బాషా, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రాజునాయక్, గోపాల్, నాయకులు గంగాధర్, వెంకటేష్, బాషా సచివాలయం సిబ్బంది వాలింటర్లు పాల్గొన్నారు.


సేవా పథకాలను అందుకున్న వాలంటీర్లు

స్కేటింగ్‌లో మెళకువలతో రాణించాలి

వేసవి శిబిరంలో డాక్టర్ పి.సుధాకర్‌రావు

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

చిన్నారులు స్కేటింగ్ క్రీడలో మంచి శిక్షణ తర్ఫీదును పొంది రాణించాలని జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం అధ్యక్షులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి.సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలోని స్కేటింగ్ రింగ్‌లో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ పి.సుధాకర్‌రావు, జిల్లా క్రీడా శాఖ సిఇఒ పివి.రమణ, జిల్లా ఒలింపిక్ సంఘం సిఇఒ పి.విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులను వారి తల్లిదండ్రులు పంపించి ప్రోత్సాహించడం అభినందనీయం అన్నారు. గత 20 ఏళ్లుగా స్కేటింగ్ క్రీడా దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా స్కేటింగ్ సంఘం వారు క్రీడా అభివృద్ధికి చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వేసవి శిబిరం తరువాత కూడా శిక్షణ సాధన చేయడం వల్ల ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అతిధులు పేర్కొన్నారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరం క్రీడా పోటీల విజేతలకు, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించిన స్కేటింగ్ క్రీడాకారులకు పతకాలు, ప్రశంసా పత్రాలను అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కేటింగ్ సంఘం కార్యదర్శి పి.సునీల్ కుమార్, శిక్షకులు అబూబాకర్, జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


స్కేటింగ్ క్రీడాకారునికి ప్రశంసా పత్రం అందజేస్తున్న డాక్టర్ సుధాకర్‌రావు, పివి.రమణ

చిన్నజొన్నగిరిలో రూ.4 లక్షల వజ్రం లభ్యం

ప్రజాశక్తి తుగ్గలి

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో శనివారం ఒక రైతుకు వజ్రం లభ్యం అయింది. ఈ వజ్రాన్ని అనంతపురానికి చెందిన ఒక వజ్రాలు వ్యాపారి రూ.4 లక్షలకు తీసుకున్నట్లు తెలిసింది. రైతు పొలంలో పనులు చేస్తుండగా వజ్రం లభ్యమైనట్లు తెలిసింది. లక్షలు విలువ చేసే ఆ వజ్రాన్ని అనంతపురానికి చెందిన ఒక వ్యాపారి కేవలం రూ.నాలుగు లక్షలకే కొన్నట్లు సమాచారం.

ఇటీవల ప్యాపిలిలో దొరికిన వజ్రాన్ని కూడా ఆ వ్యాపారి తీసుకున్నట్లు తెలుస్తోంది. వర్షం పడితే చాలు తుగ్గలి మండలం పరిధిలోని జొన్నగిరి, చిన్న జొన్నగిరి ఎర్రగుడి, పగిడిరాయి, బొల్లవానపల్లి, కొత్తూరు, ఉప్పర్లపల్లి తదితర గ్రామాలలో వజ్రాలు లభ్యమవుతుంటాయి. దొరికిన వారికి వజ్రాల విలువ తెలియకపోవడంతో వజ్రాల వ్యాపారులు రూ.కోట్ల విలువ చేసే వజ్రాలను సైతం కేవలం లక్షలకు కొంటున్నారు.

షార్టు సర్క్యూట్‌తో మంటలు

అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూల్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం విద్యుత్ లోడ్ ఎక్కువ కావడంతో శబ్దంతోమంటలు చెలరేగాయి. ఉద్యోగులు ప్రజలు కొద్దిసేపు భయభ్రాంతులకు గురయ్యారు. ఎలక్ట్రిషన్ ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగి పాండు అప్రమత్తతతో మంటలు ఆర్పి పెను ప్రమాదం జరగకుండా చేయటంతో ఉద్యోగులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే నగర మేయర్ బివై. రామయ్య, కమిషనర్ ఎ. భార్గవ్ తేజ, అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రిషన్లకు ఆదేశాలు ఇచ్చారు. వెంటనే ఎలక్ట్రిషన్ చాకచక్యంగా వ్యవహరించి ఐదు నిమిషాల్లోనే విద్యుత్ సరఫరా ప్రారంభం అయ్యేలా చేశాడు. ఈ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడానికి ప్రధానంగా నగరపాలక సంస్థ ప్రతి విభాగంలో విద్యుత్ బల్బులు అత్యధికంగా ఏర్పాటు చేసి పగలే వెన్నెల కాసినట్లు తీర్చిదిద్దడం. ప్రతి గదిలో ఎసిలు ఏర్పాటు చేయడం తోపాటు ఎలక్ట్రిక్ కార్లకు చార్జింగులు పెట్టడం కూడా ప్రధాన కారణం అని చెబుతున్నారు. ఓవర్‌లోడ్ పడటం వలన ఇలాంటి ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుకుంటున్నారు.


ప్రమాదస్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్


కాపాడిన శివువుతో కిమ్స్ హాస్పిటల్ వైద్యులు , సిబ్బంది

8 రోజుల శిశువును కాపాడిన కిమ్స్ వైద్యులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన 8 రోజుల శిశువుకు మూత్రపిండాలు పాడవడంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అత్యంత జాగ్రత్తగా డయాలసిస్ చేసి శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను కిమ్స్ ఆస్పత్రి నియోనాటాలజిస్టులు డాక్టర్ హెచ్ఎ .నవీద్, డాక్టర్ భరత్‌రెడ్డి, డాక్టర్ ఎస్.భారతి వివరించారు. “షబ్బీర్ హుస్సేన్, అబు సలేహా దంపతులకు పుట్టిన 8 రోజుల శిశువు పాలు సరిగా తాగకపోవడం, బరువు తగ్గిపోవడం లాంటి సమస్యలు ఉండటంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. శిశువును నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు. రక్తపరీక్షలు చేస్తే తీవ్రమైన డీహైడ్రేషన్ కారణంగా మూత్రపిండాలు పాడైనట్లు తేలింది. మూర్ఛ కూడా వస్తుండటంతో వెంటనే వెంటిలేటర్ మీద పెట్టాల్సి వచ్చింది. పరీక్షలు చేయగా శిశువు క్రియాటినైన్ స్థాయి 16 ఎంజీ/డీఎల్ ఉంది. సాధారణంగా అయితే ఇది కేవలం 0.2 నుంచి 0.9 మధ్య మాత్రమే ఉండాలి. ఈ సమస్య కారణంగా శిశువుకు మూత్రం కూడా రావట్లేదు. మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ అనంత్ నేతృత్వంలో శిశువుకు పెరిటోనియల్ డయాలసిస్ మొదలుపెట్టారు. 5 రోజుల పాటు ఇలా డయాలసిస్ చేసిన తర్వాత మూత్రపిండాల పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. వెంటిలేటర్ తొలగించిన తర్వాత పాలు తాగడం కూడా మొదలైంది. 21 రోజుల పాటు ఎన్ఐసియులో చికిత్స చేసిన తర్వాత శిశువుకు తల్లిపాలు పట్టించి డిశ్చార్జి చేశాం. ఈ చికిత్స మొత్తం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో పూర్తి ఉచితంగా చేయడం మరో విశేషం అని వైద్యులు తెలిపారు.

డాక్టర్ కెవి సుబ్బారెడ్డిలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

హెటిరో ల్యాబ్స్‌కు 45 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : నగర శివారులోని డాక్టర్ కెవి. సుబ్బారెడ్డి ఎంబిఎ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన హెటిరో లాబ్స్ సంస్థ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. శుక్రవారం నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు ఎంబిఎ ఫార్మసీ డిగ్రీ పీజీ కోర్సులు పూర్తయిన 90 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ జి.సీమోను రాత , మౌఖిక పరీక్షలు నిర్వహించాక 45 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కె.విశ్వమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవిశంకర్ తెలిపారు. ప్రెస్‌మీట్‌లో అధికారులు డాక్టర్ మరియా సుధా, డాక్టర్ సుమన్ కళ్యాణ్, వివిధ విభాగాధిపతులు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

లోకేష్ పాదయాత్ర వల్ల ఒరిగేదేమి లేదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

వ్యక్తిగత దూషణలు తప్ప నారా లోకేష్ పాదయాత్ర వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఆదోని మున్సిపల్ మైదానంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం మున్సిపల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. టిడిపి ఐదేళ్ల పాలనలో అమరావతి తప్ప రాష్ట్ర అభివృద్ధిని నారా చంద్రబాబు నాయుడు విస్మరించారన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఎంపీ, ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులకు సేవ చేసే అవకాశం లేదని, సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లకు అలాంటి అవకాశం కల్పించారని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించే పథకాల వివరాలను ఎప్పటికప్పుడు వివరించి పేదలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ శాంతా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కామాక్షి, తిమ్మప్ప, కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, హిందూ, ఉస్మాన్, రఘునాథరెడ్డి, వసీం, ఫయాజ్ అహ్మద్, ఇంతియాజ్, రాజేశ్వర్ రెడ్డి, రాజేశ్వరి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రమేష్ యాదవ్, బీటీ లక్ష్మన్న, సిద్ధ రమేష్ మధుసూదన్ శర్మ, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జిలేకానిబి, పెరిగేలా నారాయణ, రామకృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, చంద్రమోహన్ సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీలు వేణు గోపాల్, కృష్ణ, విరేష్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కాంటాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది పర్మనెంట్ చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జై నాగరాజు కే సాల్మన్ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు జాత నిర్వహిస్తుందని జూన్ 1వ తేదీన ఎమ్మిగనూరుకు వస్తుందని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని నాలుగు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఇంతవరకు రెగ్యులర్ చేయలేదన్నారు. సమాన పనికి సమానవేతనం చెల్లించాలని, తదితర డిమాండ్ల సాధనకు జాతా నిర్వహిస్తున్నట్లు జాతను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పల్లవి రాజు ఇస్మాయిల్ మునీందర్ ముక్తర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటలతో అభివృద్ధి

ప్రజాశక్తి - దేవనకొండ

జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతులకు 100 శాతం రాయితీతో అందిస్తున్న పండ్ల మొక్కలను సద్వినియోగం చేసుకొని రైతుల అభివృద్ధి చెందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కరివేముల గ్రామంలో హార్టికల్చర్ కింద సాగుచేసిన చీని తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి హార్టికల్చర్‌తోనే సాధ్యం అని తెలిపారు. పండ్ల మొక్కలు సాగు పట్ల ఆసక్తి ఉన్న రైతులు ఉపాధి హామీ పథకం కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. పండ్ల మొక్కలు సాగు చేసుకోవడానికి రైతులు ముందుకు రావాలని తెలిపారు. అదేవిధంగా జాబు కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణమూర్తి, ఈసీ రంగస్వామి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు బసవరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.


చీని తోటను పరిశీలిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్

రెండో రోజు రిలే నిరాహార దీక్ష

పెద్ద చెరువును స్వాధీనం చేసుకోవాలని

మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలం పరిధిలో పాండవుగల్ గ్రామ పెద్ద చెరువును స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మూడు రోజులపాటు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. కోర్టులో పెండింగ్లో ఉన్న పాండవగల్ పెద్ద చెరువు సమస్య పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి. దీక్షలకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ దీక్షలను సిపిఎం మండల కార్యదర్శి కే లింగన్న ప్రారంభించారు. దీక్షలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు రామాంజనేయులు అధ్యక్షత వహిం చారు. ఈ దీక్షలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద చెరువు ను స్వాధీనం చేసుకునే అంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కోర్టులో వెంటనే జోక్యం చేసు కోవాలన్నారు. రెండవ రోజు దీక్షలో సిపిఎం శాఖ కార్యదర్శిలు కే పాండురంగ గోవిందు, పార్టీ సభ్యులు డిజైనర్స్ రెడ్డి భీమాంజనేయులు, రమేష్, కొండయ్య, పార్టీ కార్యకర్తలు టీ గోవింద్ రెడ్డి, కే ఉసేని, ఆంజనేయ, బి హనుమయ్య, పకీరయ్య, మల్లికార్జున, దీక్షలో కూర్చున్నారు.


మాట్లాడుతున్న నాయకులు

దీక్షలకు సిపిఎం పట్టణ కమిటీ, ప్రజా సంఘాల మద్దతు

పాండవగల్లు పెద్ద చెరువును స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సిపిఎం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు భీమానంద రెడ్డి, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్నా, పిఎస్ గోపాల్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీగా గ్రామంలోనే కాకుండా ఆదోని సబ్ కలెక్టర్ ముందు కూడా దీక్షలు నిర్వహించాలని ఆ సందర్భంగా మా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి అనిఫ్ బాష, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్వతారోహకుడు సురేష్ బాబుకు సహకారం

- టెన్సింగ్ నార్గే అవార్డుకు సిఫారసు చేస్తాం - ఎంపీ సంజీవ్ కుమార్, ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రముఖ పర్వతారోహకుడు యువకుడు జి సురేష్ బాబుకు అవసరమైన సహకా రాన్ని అందించి ప్రోత్సహిస్తామని కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ కుమార్, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిలు అన్నారు. శనివారం సురేష్ బాబు స్వగృహానికి వెళ్లి వారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్ బాబు పర్వతారోహణలో కేవలం గోనెగండ్ల గ్రామానికి, కర్నూలు జిల్లాకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దక్షిణ భారతదేశం మొత్తం గర్వించదగినటువంటి ఆదర్శవంతమైన యువకుడని అన్నారు.

దక్షిణాది క్రీడాకారుల పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు

సురేష్ బాబు ప్రపంచంలో ఏడు ఖండాలు ఉంటే ఐదు ఖండాలలో అతి ఎత్తైన పర్వతాలను విజయవంతంగా అధిరోహించాడని అన్నారు. పలురికార్డులను సాధించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోనూ చోటు సంపాదించాడని, గిన్నిస్ బుక్‌కు సంబంధించిన రుసుము రూ.50 వేలు నగదు చెల్లించకపోవడంతో ఆ అవార్డు ఆయనకు అందలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డుకు సమాంతరంగా పర్వతారోహణలో అందించే టెన్సింగ్ నార్గే అవార్డును సురేష్ బాబుకు ఇంతవరకు అందజేయకపోవడం శోచనీయమని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఒకటి, రెండు పర్వతాలు అధిరోహించిన వారికి ఈ అవార్డును అందజేస్తున్నారని, దక్షిణ భారతదేశం తరపున ఎన్నో పర్వతాలను అధిరోహించిన సురేష్ బాబుకు ప్రాంతీయ వ్యత్యాసాలతో అవార్డు ఇవ్వకపోవడం సరికాదని అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎంపీల సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి తగిన సహకారం అందజేయడంతో పాటు అవార్డు అందించేందుకు కృషి చేస్తా మని అన్నారు. సురేష్ బాబును ఈనెల 31న పత్తికొండలో జరిగే సభకు హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడించి అతని సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. అనంతరం వ్యక్తిగతంగా వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నసురుద్దీన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో చైర్మన్ కాశిరెడ్డి, స్థానిక వైకాపా నాయకులు భాస్కర్ రెడ్డి, బి ఉస్మాన్ నదీముల్లా, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.


సురేష్ బాబును సన్మానిస్తున్న దృశ్యం

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మంత్రాలయం మండలంలోని సూగూరు గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వేలాది మంది బహుజనులు విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మాలమహానాడు జిల్లా నాయకులు మల్లేష్ కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఎస్సి, ఎస్టి కమిషన్ విక్టర్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ డిజిపి సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మిస్ట్రేటివ్ కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్ పాల్గొంటారని తెలిపారు. 'మన గ్రామం మన దేవుడు మన పండగ అనే నినాదం'తో చిన్న పెద్ద అని బేధం లేకుండా వేలాదిగా తరలిరావాలని కోరారు. అంబేద్కర్ గారి ఆశయాలు మరుగున పడకూడదు అని రాబోయే భవిష్యత్ కు ఆదర్శం అని కులమతాలకు ప్రాంత వర్గ విభేదాలకు తావులేకుండా సమసమాజ స్థాపనే ఆయన ధ్యేయం అని అన్నారు. యావత్ యువత ఆయన స్ఫూర్తి ని వారసత్వ ఆస్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. జూన్ 2న (శుక్రవారం) ఉదయం 10:30 నిముషాలకు ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, మురళి, నర్సింహులు, కేశవులు సిద్దరాముడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

31న మాలల సింహగర్జన

ఈనెల 31న నిర్వహించే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని స్థానిక మాల మహానాడు కార్యాలయం నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు ఎద్దుల చెన్నయ్య అధ్యక్షతన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, తాలూకా అధ్యక్షుడు బుడుమెద్దుల. రవిచంద్ర కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మాలల సింహగర్జన సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కురుకుంద, గోపాల్, వన్నురప్ప, వీరభద్ర, భరత్, సిద్ధ రాముడు, బుడుమెద్దుల.రమేష్, రామంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పించిన నాయకులు

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

ప్రజాశక్తి - ఆదోని

స్వతంత్ర సమరయోధులు, భారత తొలి ప్రధాని, నవ భారత నిర్మాత, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 59వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆదోని మైనార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దేవిశెట్టి ప్రకాష్, జిల్లా మైనార్టీ ఛైర్మన్ ఎండి నూర్ మాట్లాడారు. పంచవర్ష ప్రణాళికలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కర్మాగారాలు, విద్యా కోసం ఎన్నో యూనివర్సిటీలు, ఆరోగ్యం కోసం ఎన్నో ఆసుపత్రిలు ఏర్పాటు చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బి తాయన్న, ఐఎన్‌టిసి జిల్లా ఉపాధ్యక్షులు జయరాం, ఆదోని యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట కలందర్, దొడ్డనకేరి లక్ష్మన్న, గురుస్వామి, కోశాధికారి మాణిక రాజు పాల్గొన్నారు.


నిందితులను చూపిన పోలీసులు

కర్నాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆదోని

అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యంను ఆదోని పట్టణం శిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు వన్ టౌన్ సిఐ విక్రమ సింహ తెలిపారు. శనివారం సిఐ విక్రమ సింహ మాట్లాడుతూ మట్కా బీటర్ గశేష్, యువరాజ్, హనుమన్న, వీరేష్ రెండు లగేజి బ్యాగుల్లో ఏడు బాక్సుల కర్నాటక మద్యంను తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అక్రమ సారా, కర్ణాటక మద్యం అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం 9121101135 ద్వారా పోలీసులకు అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీల్లో ఎస్ఐ జహీర్, సిబ్బంది రంగస్వామి, హెచ్‌సీ వీరా రెడ్డి, సుధీర్, రంగస్వామి, అయ్యన్న, ముస్తాఖ్ పాల్గొన్నారు.

నేడు అండర్19 కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అరంజ్యోతి నగర్, అరులయ్య గుడి వెనుక పెద్ద మాదిగ గేరి వద్ద ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీశే ఫిలిప్స్ టీచర్ 7వ వర్ధంతి సందర్భంగా అండర్–19 కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం విలేకరులకు తెలిపారు. 28న ఆదివారం ఉదయం 8:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల లోపు ముగిస్తారన్నారు. మొదటి బహుమతి రూ.2000ను యస్. అమర్ ప్రకాష్, రెండవ బహుమతి రూ.1000 ఉలిద్ర రవి కుమార్ స్పాన్సర్ చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డుతో రూ.200 రుసుము చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారుల బరువు 65 కేజీల లోపు ఉండాలని, అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమని, క్రీడాకారులకు ఎలాంటి భోజన వసతి ఉండదన్నారు. వివరాలకు 6300971994, 8074757494, 7799058816 సంప్రదించాలని కోరారు.

వైఎస్ఆర్ బీమా కింద ఆర్థిక సాయం

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని దుప్పనగుర్తి గ్రామంలో గుండెపోటుతో మరణించిన రామాంజనేయులు కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం తక్షణ సాయం కింద రూ.10వేలు ఆర్థిక సాయంను అధికారులు అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి సుంకన్న ఆధ్వర్యంలో శనివారం మండల వైసిపి నాయకులు కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ హనుమంత రెడ్డి, పి కోటకొండ సర్పంచ్ తిమ్మక్క, భర్త లింగన్న, వైసిపి నాయకులు కృష్ణ, రంగడులు మృతుని కుటుంబ సభ్యులకు నగదును అందించారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

కోలుకోలేక యువకుడు మృతి

ప్రజాశక్తి- దేవనకొండ

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన షేక్షావలి(28) అనే యువకుడు రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించాడు. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. అత్తింటి కుటుంబ సభ్యులు, భార్య వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భూపాలుడు తెలిపారు.

బాల్య వివాహాల పట్ల అవగాహన

ప్రజాశక్తి -పెద్దకడబూరు

పెద్దకడబూరు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలింగమ్మ, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు పాల్గొని బాల్యవివాహాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

వేప ఆకుపై సీనియర్ ఎన్టీఆర్ చిత్రం

ప్రజాశక్తి - ఆదోని



నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా క్షమ రచేడు ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్న ప్రముఖ కళాకారుడు మల్లికార్జున ప్రతిభ కనబరిచారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా వేప ఆకుపై బ్లేడు సహాయంతో 1 ఇంచు సైజులో సూక్ష్మ కళాకృతిలో భాగంగా చిత్రాన్ని చిత్రీకరించినట్లు మల్లికార్జున పేర్కొన్నారు. ఇలాంటి మరెన్నో చిత్రాలను చిత్రీకరించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

సమస్యలు ప్రస్తావించినా పరిష్కారం కవాడం లేదు

- సర్వసభ్య సమావేశంలో మండిపడ్డ ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-ఆలూరు

మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన తాగునీటి, విద్యుత్, పాఠశాల సమస్యలు పరిష్కారం కావడం లేదని అధికారులపై ఎంపిటిసిలు, సర్పంచులు మండిపడ్డారు. శనివారం స్థానిక యంపిడిఓ కార్యాలయం హల్ నందు మండల అధ్యక్షులు రంగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హులేబీడు యంపిటిసి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం యంపిటిసిలకు నిధులు కేటాయించకపోవడం వల్ల గ్రామాల్లో ప్రజలకు సమాధానం చెపుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. వైస్ యంపిపి బోయ నాగవేణి, యంపిటిసిలు శేక్షవలి, దేవరాజులు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు పడి పోయిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఆలూరు పట్టణంలో తాగునీరు సక్రమంగా రావడం లేదని 4వ వార్డు యంపిటిసి జీర నాగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని సర్పంచులు రాజశేఖర్, సుధాకర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జడ్పీటీసీ ఏరురు చంద్రశేఖర్, మార్కెట్ యాడ్ ఛైర్మెన్ గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు.



ఈకార్యక్రమంలో యంపిడిఓ అల్లాబకాష్, డాక్టర్ మారుతి, ఏఓ వెంకటేశ్వర గౌడ్, ఏపిఓ హేమ సుందర్, ఏఈలు మోహన్, లోకేష్, చౌడరెడ్డి, ఏపియం ఆంజనేయ, సర్పంచులు, యంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జలకళ సన్నకారు రైతులకు జీవకళ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ద్వారా సన్నకారు రైతన్నలను దృష్టిలో ఉంచుకొని తమ సాగుభూమి లో వైయస్సార్ జలకళ పథకం ప్రతి సన్నకారు రైతన్నలను జీవకళగా నిలుస్తుందని మండల వ్యవసాయ సలహ మండలి అధ్యక్షులు మురళీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని సాతనూరు గ్రామానికి చెందిన సర్వే నంబర్ 388/బి చెందిన కురువ అయ్యన్నకు వైఎస్సార్ జలకళ పథకం ద్వారా వ్యవసాయ బోరు ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మురళీ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రైతుకు కనిష్టంగా హెక్టార్ లోపు, గరిష్ఠంగా ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న సన్నకారు రైతులకు వైయస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా బోర్ వేయించి, వ్యవసాయ కనెక్షన్ కింద అవసరమైన మోటారుతో సహా బిగించి ఇవ్వడం జరుగుతుందని, వైయస్సార్ జలకళ పథకం కోసం సంబంధిత గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శేషప్ప,వడ్డే చంద్రశేఖర్,దేవపుత్ర,రామన్న,చిన్న అయ్యన్న,కాశీం బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


జలకళ బోరును ప్రారంభిస్తున్న మురళి మోహన్ రెడ్డి

బాలనాగిరెడ్డి గెలుపుకు కృషి చేస్తా

- వైసిపి తీర్థం పుచ్చుకున్న ఈరన్న గౌడ్

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని రచ్చుమర్రి గ్రామ వైసిపి నాయకులు ఈరన్న గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో ఆ పార్టీ రాష్ట్ర యువనేత వై. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరన్న గౌడ్ టీడీపీ నుంచి వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన ఈరన్న గౌడ్‌కు ప్రదీప్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈరన్న గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే టీడీపీ నుంచి వైసిపిలోకి వలస పర్వం కొనసాగుతుందని వివరించారు. అంతకు ముందు వై. ప్రదీప్‌రెడ్డికి శాలువ కప్పి గజమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకోబ నాయకులు రోగప్ప, రవి రెడ్డి, లక్ష్మయ్య, బాబు, హనుమంతు, నర్సన్న గౌడ్, రామాంజిని, యోహన్, నరసింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ఈరన్న గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రదీప్‌రెడ్డి


గ్రావెల్ ద్వారా చదును చేయిస్తున్న సర్పంచ్ కొండా పురుషోత్తం

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు సర్పంచ్ కొండా పురుషోత్తం తెలిపారు. శనివారం మెయిన్ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్ళు అడ్డరోడ్డు పూర్తిగా కంకర తేలి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వెంటనే స్పందించి మట్టి గ్రావెల్‌ను కంకర తేలిన గుంతలకు వేయించి జెసిబి ద్వారా చదును చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ నిధులు లేనందువలన అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామన్నారు. ప్రస్తుతం మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ పరిష్కరిస్తున్నామన్నారు.

పార్లమెంట్ నూతన భవనాన్ని రాష్ట్రపతిచే ప్రారంభించాలి

ప్రజాశక్తి - ఆదోని

నేడు ప్రారంభించనున్న పార్లమెంట్ నూతన భవనాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభించాలని ఎరుకుల సంఘం నాయకుడు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులు రాష్ట్రపతిచే నియమించబడతారని, పార్లమెంట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానించకపోవడంపై అన్ని గిరిజన సంఘాలు ఖండిస్తున్నాయన్నారు. నూతన పార్లమెంట్ భవనాన్ని ఆవిష్క రించే హక్కు రాష్ట్రపతికే ఉంటుందన్నారు. సమావేశంలో ఎరుకల సంఘం నాయకులు మారుతి రావు, హనుమేష్, రామకృష్ణ, సుంకన్న పాల్గొన్నారు.

కాలువలో పూడిక తీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల పరిధిలోని వగరూరు గ్రామ శివారులోని చెరువు నుంచి బూదూరు వరకు ఉన్న కాలువలో పూడిక తీత పనులను వైసిపి మండల ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కాలువలో పేరుకుని పోయిన చెత్త చెదారాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. త్వరలోనే రైతుల కోరిక మేరకు సాగు నీరు అందించడం జరుగుతుందని విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగా రెడ్డి, ఎంపీటీసీ చినన్న, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చాలి

ప్రజాశక్తి - కోసిగి రూరల్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బడి బయటి పిల్లలను అందరిని బడిలో చేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం నమోదు లక్ష్యంగా నాడు–నేడు, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, విద్యాదీవెన వంటి అనేక కార్యక్ర మాలను నిర్వహిస్తోందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్.కె. వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విద్యార్థులు కోసిగిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎపిసి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు బడి బయటి పిల్లలకు సంబం ధించిన సమగ్ర సర్వేను నిర్వహించామని, సర్వే పూర్తి ఫలితాలను కలెక్టర్ సమర్పించడం జరుగుతుందన్నారు. తదుపరి వారందరిని బడులలో చేర్చేందుకు కలెక్టర్ మార్గదర్శకత్వం క్రింద ప్రణాళికలు రచించి అమలు చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా పదవతరగతి,ఇంటర్, ఫెయిల్ అయిన విద్యార్థులు ఎక్కువగా డ్రాప్ అవుట్ లుగా ఉన్నారని, వారిని బడులలోకి తిరిగి తీసురావడానికి ఈ విద్యాసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పద్ధతులను అనుసరించబోతున్నదని అన్నారు. ఈ ర్యాలీలో ఎంఇఒ మొయినుద్దీన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమినే స్మశానానికి కేటాయించాలి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండల పరిధిలోని బి అగ్రహారం గ్రామంలో ప్రభుత్వ భూమిలోనే స్మశానానికి స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామంలోని అన్ని సామాజిక తరగతులకు చెందిన ప్రజలు స్మశాన భూమి లేక గత మూడు నెలల కాలంలో మూడు సామాజిక తరగతులకు చెందిన మాల రాజశేఖర్, బోయ మారెమ్మ, చాకలి ఆదెమ్మలు మృతి చెందినప్పుడు పూడ్చే ఆరడుగుల స్మశాన భూమి కోసం ఆందోళనలు నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించుకున్నామని గ్రామస్తులు అన్నారు. కావున గ్రామంలోని 244 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో స్మశాన భూమిని ఏర్పాటు చేయాలని గ్రామ సభ ద్వారా గ్రామపంచాయతీ తీర్మానాన్ని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, వినతిపత్రాన్ని సర్పంచి రంగారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిమ్మన్న, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, జనార్దన్ నాయుడు, మాలగిరి కురువ గోవిందు, నరసింహులు, హనుమంతు, ఉల్చెప్ప, వెంకన్న, బసప్ప, ఎంసీ రంగస్వామి పాల్గొన్నారు.


సర్పంచ్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు



సూర్య ప్రతాపం..

- చాగలమర్రిలో రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు
- 43.5 డిగ్రీలు నమోదు - ఉదయం 9 దాటితే బయటకు రాలేని పరిస్థితి
- నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు



ప్రజాశక్తి - చాగలమర్రి

సూర్యుడి ప్రతాపానికి చాగలమర్రిలో వరుసగా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మండుతున్న ఎండల ధాటికి ఉదయం 9 గంటలు దాటితే జనం బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఓ పక్క వడగాడ్పులు, మరో పక్క ఉక్కపోతతో జనం విలవిల్లాడుతున్నారు. ఈ ప్రాంతంలో మల్లె తోటలు అధికం. ప్రస్తుతం పూల దిగుబడి అధికంగా ఉంటుంది. ఎండ దెబ్బకు పూల కోతలకు రావడానికి కూలీలు జంకుతున్నారు. ఒక వేళ వచ్చినా వారు ఉదయం 11 గంటలకంతా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఇక పని మధ్యలో రెండు సార్లు కూల్ డ్రింక్స్, మజ్జిగ, చల్లని నీరు అందజేయాల్సి వస్తుందని, లేకపోతే పనులకు రాలేమని చెబుతున్నారని రైతులు పేర్కొంటున్నారు.

39, 41, 43, 42, 43.5.. ఇవేమీ పరీక్షలో వచ్చిన ర్యాంకుల కాదు.. చాగలమర్రిలో వరుసగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు. సూర్యుడి భగ భగలకు జనం బెంబేలెత్తిపోతున్నారు. మండుతున్న ఎండల కారణంగా ఉదయం 11 గంటలైతే చాలు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ నెల 14వ తేదీన 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అప్పటి నుంచి వరుసగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ నెల 18న అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. 19, 20వ తేదీల్లో 42 డిగ్రీలు, 21, 22, 23వ తేదీల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం, శుక్రవారం 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు, తాపీ పని చేసేవారు, ఉపాధి హామీ కూలీలు ఎండలకు భయపడి పనులకు వెళ్లడం లేదు. ఒక వేళ వెళ్లినా ఉదయం 11 గంటల లోపే ఇళ్లకు చేరుకుంటున్నారు. చాగలమర్రి ప్రాంతంలో ఎక్కువగా రైతులు మల్లె తోటలు సాగు చేస్తారు. మల్లెపూల దిగుబడి వేసవిలోనే ప్రారంభమవుతుంది. ప్రస్తుతం తోటల్లో పూలు విరగ్గాశాయి. అయితే మల్లెపూల కోతలకు కూలీలు రావడంలేదు. ఎండ వేడిమికి పనులఉ రాకపోవడం, వచ్చిన వారు అధికంగా కూలీ డిమాండ్ చేస్తున్నారు. అలాగే మధ్యలో కూలీలకు మజ్జిగ, శీతల పానీయాలు అందజేయాల్సి ఉంటుంది. ఇక గంటకోసారి చల్లని నీరు ఇవ్వాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఎండలు మండుతుండటంతో ఉక్కపోత వేధిస్తుంది. దీంతో ఇంట్లో ఉండలేక చెట్ల కింద, ఆలయాల్లోని అరుగులపై ప్రజలు సేదదీరుతున్నారు.



అరుగుపై సేదదీరుతున్న వృద్ధులు

జాగ్రత్తగా ఉండాలి

ఈ వేసవిలో నమోదవుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. నీరు చెమట రూపంలో అధికంగా ఆవిరై కళ్లు తిరగటం, నీరసం, వాంతులు, విరేచనాలై తద్వారా శరీరంలో వేడి ఎక్కువై వడదెబ్బకు గురై, పరిస్థితి విషమించి ప్రాణాపాయం కలిగే ప్రమాద ముంది. వడదెబ్బ నుంచి కాపాడు కునేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలి. ప్రతి అరగంటకొకసారి చల్లని మజ్జిగ, నీరు అధికంగా తీసుకోవాలి. ఉప్పు, కారం, మసాల పదార్థాలు తక్కువగా తీసుకోవాలి.

- డాక్టర్ ఇమ్రాన్, మండల వైద్యాధికారి.



ముగిసిన యువగళం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏప్రిల్ 13న డోన్ అసెంబ్లీ నియోజకవర్గంతో ప్రారంభమై మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంతో ముగిసింది. మొత్తం 40రోజుల పాటు జిల్లాలో పాదయాత్ర సాగింది. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 45 మండలాలు, 281 గ్రామాల మీదుగా 507 కిలో మీటర్లు పొడవున యువగళం పాదయాత్ర కొనసాగింది. జిల్లాలో 40 రోజుల పాదయాత్రలో లోకేష్కు వివిధవర్గాలు, ప్రజలనుంచి రాతపూర్వకంగా 868 వినతిపత్రాలు అందాయి. కర్నూలులో మినహా మిగిలిన 13 నియోజకవర్గాల్లో బహిరంగసభల్లో పాల్గొన్న లోకేష్ 25 ముఖాముఖి సమావేశాలు నిర్వహించి ఆయా వర్గాల సమస్యలు తెలసుకున్నారు. దారి పొడవునా లోకేషు మహిళలు, యువకులు, వద్ధులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు.

అవినాష్‌రెడ్డి అనుచరుల అరాచకం: తన తల్లి చిక్సిత నిమిత్తం కర్నూలులో అవినాష్‌రెడ్డి ఉండగా అవినాష్ అనుచరులు కర్నూలులో అరాచకం సష్టించారు. మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఎంపీ అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తారన్న వార్తల నేపథ్యంలో విశ్వభారతి హాస్పిటల్ వద్దకు చేరుకున్న అవినాష్ రెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. ఆసుపత్రి వద్ద కవరేజ్ కోసం ఉన్న మీడియా ప్రతినిధులపై దాడి చేశారు. ఆర్‌టివి ప్రతినిధితో పాటు ఇద్దరు కెమెరామెన్లు, ఆంధ్రజ్యోతి, ఈ టీవీ విలేకరులపై, సూర్య ఫోటోగ్రాఫర్ అంజిపై అవినాష్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారు. తీవ్ర దుర్భాషలాడుతూ కొట్టారు. ఆసుపత్రి వద్ద మీడియా వ్యక్తులు ఎవరు ఫోటోలు వీడియోలు తీయకుండా అవినాష్‌రెడ్డి అనుచరులతో పాటు వైసిపి నాయకులు పహారా కాశారు. ఫోటోలు తీసిన కొందరు మీడియా వ్యక్తులపై బెదిరింపులకు పాల్పడి ఫోటోలను డిలీట్ చేయించారు. అయినా పోలీసులు దాడి చేసిన వారిపైన కేసులు పెట్టలేదు. పోలీసులకు జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కడప, ఇతర జిల్లాలనుంచి వచ్చిన అవినాష్‌రెడ్డి అనుచరులు నాలుగు రోజులపాటు కర్నూలులో మకాంవేసి గాయత్రి ఎస్టేట్‌లోని పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర ఆటంకం కల్పించారు. సిబిఐని హాస్పిటల్ ఆవరణలోకి రానివ్వకుండా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అవినాష్‌రెడ్డి అనుచరులకు , అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు పోలీసులు రక్షణ కల్పించారు తప్ప వారి ఆగడాను అడ్డుకోలేక పోయారు. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తీవ్ర విమర్శలు చేశాయి. సిఐ స్థాయి పోలీస్ అధికారిని భయపెట్టినా తేలుకుట్టిన దొంగళ్లా ఎందుకు ఉండి పోయారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. అవినాష్‌రెడ్డి తల్లిని ఎట్టకేలకు శుక్రవారం హైదరాబాద్‌కు తరలించడంతో కర్నూలులో హడావుడి తగ్గింది.

భానుడి ప్రతాపం : మార్చి చివరి వారం నుంచి భానుడు భగభగలాడుతూ ఎండ వేడిమిని పెంచుతున్నాడు. జిల్లాలో వేసవి తీవ్రత అధికమై నిప్పుల కొలిమిని తలపిస్తోంది. గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మరింత వేడి పెరగడంతో అత్యధికంగా ఆళ్లగడ్డలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పాణ్యం, నంద్యాలలో 44, బనగానపల్లె, శ్రీశైలం, నందికొట్కూరులో 43, డోన్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మే నెలాఖరు వరకు ఎలాంటి ఎండలు ఉంటాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



రాయితీపై వ్యవసాయ పరికరాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో బిందు సేద్యం రాయితీ కింద వ్యవసాయ పరికరాలను అందించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని ఏపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిందు, తుంపర సేద్యంకు నంద్యాల జిల్లాకు 2023-24 సంవత్సరానికి 5000 హెక్టార్లు లక్ష్యంగా కేటాయించారని, అవసరమైన ప్రతి రైతుకు రాయితీపై పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఐదెకరాలు లోపు ఉంటే 90 శాతం రాయితీ, ఆ పైన ఉన్న రైతులకు 70 శాతం రాయతీపై పరికరాలు అందజేస్తారని, స్ప్రింకర్ పరికరాలు ఐదు ఎకరాలలోపు రైతులకు 55 శాతం, అంతకంటే పైన వున్న రైతులకు 45 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. జిల్లాకు 11 కంపెనీలను కేటాయించినట్లు తెలిపారు. రైతులు వారికి నచ్చిన కంపెనీను ఎన్నుకోవచ్చని పేర్కొన్నారు.

కౌలు గుర్తింపు కార్డుల

దరఖాస్తు గడువు పొడగించాలి

జెసికి కౌలురైతు సంఘం వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కౌలుదారుల గుర్తింపు కార్డులకు దరఖాస్తు గడువు పొడిగించాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మార్క్, సుధాకర్, జిల్లా నాయకులు ఎలియాలు జాయింట్ కలెక్టర్ టి.నిశాంతిని కోరారు. శనివారం జెసిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంద్యాల జిల్లాలో ఉన్న భూ యజమానుల దగ్గర నుండి కౌలు ఒప్పందం చేసుకొన్న కౌలుదారులకు సిసిఆర్‌సి కార్డుల కోసం ధరఖాస్తు గడువు ఈ నెల 31 వరకు గడువు ప్రభుత్వం ఇచ్చిందని, ఇంకా భూములు కౌలు ఒప్పందం చేసుకోని కౌలుదారులు చాలా మంది ఉన్నారని చెప్పారు. జూన్ మొదటి వారం వరకు కౌలు ఒప్పందాలు జరిగే అవకాశాలు ఉన్నందున వీరికి కూడా అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. గడువు పొడిగించకపోతే వీరందరూ సిసిఆర్‌సి కార్డులను కోల్పోయో ప్రమాదం ఉందన్నారు. కౌలు గుర్తింపు కార్డులు లేకపోతే ప్రభుత్వం అందించే పంట నష్ట పరిహారం వంటి లబ్ధిని కౌలు రైతులు కోల్పోతారన్నారు. కావున కౌలుదారులకు జూన్ 25వ తేదీ వరకు గడువు పొడగించాలని జెసికి విజ్ఞప్తి చేశారు. అలాగే భూ యజమానితో సంబంధం లేకుండా, అగ్రిమెంట్, తదితర షరతులు లేకుండా వాస్తవ సాగుదారుడికే సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని కోరారు.

రూ.300 కోట్లతో 'వాటర్ గ్రిడ్'

- డోన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

డోన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.300 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుని యుద్ధప్రాతిపదికన చేపట్టామని, మొదటి ఫేజ్ పనులు సాగుతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం ప్యాపిలి మండలం జలదుర్గంలో రూ.2 కోట్లతో జలదుర్గం నుంచి డోన్ వరకు 1.5 కి.మీ రహదారి నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం జలదుర్గం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రజలతో గ్రీవెన్స్‌ను నిర్వహించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. తాగునీటి సమస్య వినతులపై మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ముందుగా బేతంచెర్ల వాసులకు, తర్వాత దశలవారీగా డోన్, ప్యాపిలీ మండలాలకు కూడా ఇంటింటికి తాగు నీరు అందిస్తామని తెలిపారు. భూమికి సంబంధించిన పలు సమస్యలపై స్థానిక ప్రజల వినతుల మేరకు తహసీల్దార్‌కు తగు ఆదేశాలిచ్చారు. అనంతరం స్థానిక మస్జీదుకు సంబంధించిన మౌలికసదుపాయాల కల్పనపై ముస్లింలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత మండలంలోని గోపాలనగరం నుంచి ఊటకొండ మధ్య రూ.1.5 కోట్లతో 3.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నూతన రహదారిని మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సమస్యాత్మక దేవదాయ శాఖ పరిధిలోని భూములకు బదులు మరో చోట భూములను కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలిస్తామని తెలిపారు. డోన్ నుంచి రాయలచెరువు వెళ్లే రహదారి వినతి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. డోన్ వ్యాప్తంగా 68 చెరువుల అభివృద్ధి కోసం రూ.300 కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గోరుకల్లు నుంచి మొత్తం నియోజకవర్గానికి ఇంటింటికి తాగునీరివ్వడానికే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును రూ.330 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. నీటిని శుద్ధి చేసి, సరఫరా చేసేందుకోసం నిల్వ ఉంచే ట్యాంకర్ నిర్మాణాన్ని 8 ఎకరాలలో కడుతున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. రూ.2.30 కోట్లతో ఊటకొండ చెరువును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో ఇప్పటి వరకూ రహదారి లేని చోట్ల కూడా డోన్‌లో కొత్తగా రోడ్లు అందుబాటులోకి వచ్చాయని, బుగ్గానిపల్లె గ్రామాన్ని అందుకు ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, ప్యాపిలి వ్యవసాయ సలహాదారు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి, ప్యాపిలి ఎంపిడిఒ రహమాన్, వైసిపి నాయుకలు తదితరులు పాల్గొన్నారు.



రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



వాలంటీర్లు సంక్షేమ వారధులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం

జగనన్న ప్రవేశ పెట్టిన వాలంటీర్ వ్యవస్థ ఆదర్శ ప్రాయమైనదని, వాలంటీర్లు సంక్షేమ వారధులని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని భూపనపాడులో జరిగిన వాలంటీర్ల అవార్డ్ కార్యక్రమంలో కాటసాని పాల్గొన్నారు. భూపనపాడు, కౌలురు, మద్దూరు గ్రామాల వాలంటీర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి, ఎంపిపి హుస్సేన్ బీ, ఎంపిటిసి మనోహర్, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు సద్దల సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, మద్దూరు సర్పంచి పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం ఎంపీడీవో వెంగన్న, సర్పంచ్ ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు బాబుల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వాలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజా హుస్సేన్, మూర్తు జావలి, మురళి, నాగరాజు, యాకోబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని కాపులపల్లె-మిట్టపల్లి మధ్య రహదారిపై కారులో వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి కారు దగ్ధమైంది. వివరాలు.. ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన శివ కర్నూలులో నివాసం ఉంటున్నారు. ఇటీవల చౌడేశ్వరి జ్యోతి మహోత్సవాలు జరగడంతో గ్రామానికి వచ్చారు. అనంతరం కారులో కుటుంబ సభ్యులందరు కలిసి కారులో వెళుండగా కాపులపల్లి మధ్యలో వైర్లు షార్ట్ సర్క్యూటై మంటలు చెలరేగాయి. వాహనాన్ని ఆపి అందులో ప్రయాణిస్తున్న వారు దిగి దూరంగా వెళ్లిపోయారు. కారులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.



కాలిపోతున్న కారు

ఫొటో యాప్ రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఉపాధి కూలీలకు హాజరు వేసే ఫొటో యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నల్లకాలువ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి పరిశీలన చేశారు. ఉపాధి కూలీలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పనిచేస్తున్న కూలీలకు తగినంత వేతనాలు రావడం లేదన్నారు. పని ప్రదేశంలో నీడ, నీటి సౌకర్యం, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు ప్రకటనలకే పరిమితం తప్ప క్షేత్రస్థాయిలో ఆచరణలో కనిపించడం లేదన్నారు. వారం రోజులు పని చేసినా నాలుగు నుంచి మూడు రోజులు మాత్రమే మస్టర్లు పడుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి అలా జరగకుండా చూడాలన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఉపాధి కూలికి 200 పని దినాలు కల్పించి, ప్రతిరోజు 600 రూపాయల కూలి వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతికూలికి వారం వారం పే స్లిప్పులు అందించాలని, కూలీలకు రెండు పూటలా ఫొటో యాప్ రద్దు చేయాలన్నారు. వడదెబ్బ నుంచి కూలీలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అనేక సందర్భాల్లో ఉపాధి కూలీలు పాముకాటు గాయాలకు గురవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం స్పందించి కూలీలతో పని చేయిస్తున్న మేట్ల వద్ద ప్రథమ చికిత్స బాక్సులు అందు బాటులో ఉంచాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారికి వెంటనే ప్రభుత్వం ప్రత్యేక వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రాము, దరగయ్య, రాములమ్మ, లక్ష్మీదేవి, బాబు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్

మెదడును మార్చే శక్తి పుస్తకానిదే

- రచయిత మంచికంటి వెంకటేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

మెదడును మార్చే శక్తి పుస్తకాలకు మాత్రమే ఉందని ఒంగోలు జిల్లాకు చెందిన రచయిత మంచికంటి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మరో గ్రంథాలయ ఉద్యమం పేరుతో ఒంగోలు జిల్లాకు చెందిన రచయిత మంచికంటి వెంకటేశ్వర రెడ్డి చేపట్టిన బైక్ యాత్రకు శనివారం నంద్యాలకు చేరుకుంది. జిల్లా గ్రంథాలయ పాఠకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మావతి నగర్‌లోని పింగళి సూరన జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచికంటి వెంకటేశ్వర రెడ్డిని గ్రంథాలయాధికారులు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం మంచికంటి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సాహిత్య, సామాజిక చైతన్యం కోసం, గ్రంథాలయ ఆవశ్యకతను ఇంకా పెంచాలనే ఉద్దేశ్యంతో మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టానన్నారు. స్మార్ట్ ఫోన్‌వలలో చిక్కుకొని నేటి బాల్యం, యువత పుస్తక పఠనానికి దూరమయ్యారన్నారు. పిల్లలు పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే జీవితం గురించి పరిచయమవుతుందని, తద్వారా జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తెలుగు సాహిత్యంలో నీతిని ప్రబోధించే శతకాలు, సందేశాత్మకమైన, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే పుస్తకాలున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోఆపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యన్.నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకత గురించి నేటి యువతను చైతన్య పరచటానికి ఇలాంటి ఉద్యమాల అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచికంటి వెంకటేశ్వర రెడ్డి సేవలను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు శ్రీధర్, మధు, ఉపాధ్యాయులు అన్నెం శ్రీనివాసరెడ్డి, డా.నీలం వెంకటేశ్వర్లు, నరేంద్ర, పాఠకులు ఆదినారాయణ, నాగేంద్ర , వాసు తదితరులు పాల్గొన్నారు.



బైక్ యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

నిర్మాణ పనులను వేగంగా చేపట్టండి : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

జగనన్న కాలనీలలో అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. శనివారం పట్టణంలోని జగద్గురు మఠం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల అభివృద్ధి జిల్లా హౌసింగ్ పీడీ శేషుబాబు ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీల లేవుట్లో మైనార్టీ కాలనీ, చక్ర హోటల్ వెనక భాగం, దుద్యాల రస్తాలో జగనన్న కాలనీలలో, ఆత్మకూరు పట్టణంలో మొత్తం 3961 మంది లబ్ధిదారులు ఉండగా 1333 మంది ఇంటి నిర్మాణం పనులకు మొగ్గు చూపడం లేదన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో జగనన్న కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు ముందుంటున్నారని చెప్పారు. జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణం పనులపై నిర్లక్ష్యం చేస్తే అర్హులైన లబ్ధిదారుల ఇంటి పట్టాను ఇల్లు లేని నిరుపేదలకు మంజూరు చేయాల్సి వస్తుందని చెప్పారు. అనంతరం జిల్లా హౌసింగ్ పిడి శేష బాబు ఆధ్వర్యంలో దుద్యాలరస్తాలో జగనన్న కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మిరియాల దాసు, నియోజకవర్గ ప్రత్యేక అధికారిని పరమేశ్వరి, మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసులు, హౌసింగ్ డిఈ కోటేశ్వరరావు, ఏఈ, మెక్మో సీఈవో భారతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపాలిటీ చైర్మన్ ఆసియా



బాధితురాలు జైనబికి సరుకులు అందజేస్తున్న దృశ్యం

బాధితురాలికి ఐఆర్‌సిఎస్ చేయూత

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు పట్టణంలోని దాసరి పేటలో వృద్ధురాలు జైనబికి చెందిన గుడిసె ఇటీవల అగ్ని ప్రమాదానికి గురయింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వెలుగోడు మండల సభ్యులు చేయూతనిచ్చారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిటి శ్రీనివాసులు చేతుల మీదుగా వంటపాత్రలు, బియ్యం, బ్యాళ్ళు, నూనె, చింతపండు, గోధుమ పిండిని వెలుగోడు మండల రెడ్‌క్రాస్ అధ్యక్షులు మునురుద్దీన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అమీర్, నాగశేషులు, చాంద్ బాష, సలీం, రమణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలకు దరఖాస్తు చేసుకోండి : ఎఒ

ప్రజాశక్తి - బేతంచర్ల

సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని బేతంచెర్ల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి.కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు వేరుశనగ విత్తనాలను 40 శాతం సబ్సిడీతో అందజేయనున్నట్లు చెఆప్పరు. కె6 వేరుశనగ రకం సబ్సిడీ పోను రైతు రూ.5580 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కదిరి లేపాక్షి రకం సబ్సిడీ పోను రైతులు రూ.4980 చెల్లించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

- బాధితురాలు షేక్ మాలన్‌బీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

'మా కుటుంబానికి ప్రాణహాని ఉంది. మా స్థలాన్ని గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, అగ్రవర్ణ పెద్దలు అక్రమించుకోవాలని కుట్రలు చేస్తున్నారు. వారి నుంచి మాకు రక్షణ కల్పించండి' అని జూపాడుబంగ్లా మండల కేంద్రానికి చెందిన మైనారిటీ మహిళా షేక్ మాలన్ బీ జిల్లా ఎస్‌పిని కోరారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఈ నెల 18న ఉదయం 8 గంటల సమయములో దౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేశించి తనను, తన భర్తను, నా కుమార్తెను ఇష్టం వచ్చినట్లు తిట్టి కొట్టారన్నారు. ఇంటి ముందు నిర్మించుకున్న బాత్ రూము, లెట్రిన్, మెట్లను కూలగొట్టారని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు స్పందించి మాకు రక్షణ కల్పించాలని, తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.


కాలనీలోకి ఎమ్మెల్యే రాకుండా అడ్డుగా కూర్చున్న మహిళలు

భూపనపాడులో ఎమ్మెల్యేకు నిరసన సెగ

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని భూపనపాడు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. గ్రామంలోని బిసి కాలనీకి చెందిన మహిళలు తమ సమస్యలు పరిష్కరించాలని, ఆ తర్వాతే తమ వీధిలోకి రావాలని ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. గతంలో హామీలిచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని కాలనీ వాసులు వైసిపి నాయకులతో వాగ్వివాదం చేశారు. సమస్యలు పరిష్కరించిన తరువాతే కాలనీలోకి రావాలని స్థానిక మహిళలు డిమాండ్ చేశారు. వర్షాకాలంలో రోడ్లు సరిగ్గా లేక డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుందని కాలనీ వాసులు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న వారిపై స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేడు మంగంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల : మండలంలోని మంగంపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ దస్తగిరి రెడ్డి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాన్ని వైద్యులు కీళ్ళ, కండరాలు, చెవి, పంటి, స్త్రీ వ్యాధి నిపుణులు వస్తారని తెలిపారు. అన్ని వ్యాధులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్ఎస్సి టాపర్స్‌కు సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థులకు శనివారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం కోటయ్య అధ్యక్షతన అభినందన సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంగ్లీషులో అత్యంత ప్రతిభ కనబరచి మొదటి ఐదు స్థానాలలో నిలిచిన పీటర్(551)కు రూ.10 వేలు, అబ్దుల్ రహమాన్(514)కు రూ.6 వేలు, అబ్జల్(513)కు రూ.4 వేలు, వైష్ణవి (512)కి రూ.2 వేలు, గణపతి రెడ్డి(502)కు రూ.2 వేలు, తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన చరితారెడ్డికి (485) రూ.2,500లు దాతలు కాసా మహేశ్వరరెడ్డి కుమార్తె మహతి జ్ఞాపకార్థం తరపున చంద్రశేఖర్ రెడ్డి, చక్రం బీడి, రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త షబ్బీర్ అహమ్మద్ తరపున నగదును వైస్ ఎంపిపి రఫీ నగదును, జ్ఞాపికలు, మెడల్స్‌ను దాత వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాబులాల్ తరపున ఆయన కుమారుడు ఉప సర్పంచ్ సోహెల్, ప్రోత్సాహక బహుమతులను గేట్ల మాబులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ అనురాధ, విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా, వార్డు సభ్యులు బ్రాందిన్, మన్సూర్, షరీఫ్, వైసిపి నాయకులు ముల్లా ఖాదర్ భాష, బబ్లూ, ఖదీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


టాపర్స్‌తో హెచ్ఎం, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు


యువతకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న నాయకులు

క్రికెట్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం జూటూరు, కోల్స్ ఆనందపురం గ్రామాల యువతకు క్రికెట్, ఇతర ఆటల కిట్లను వైఎస్ఆర్సిపి యువ నాయకులు బత్తిని చరణ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలపై ఆసక్తి చూపి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్, రాష్ట్ర యువజన నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహాయంతో యువతకు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. యువత చెడు మార్గాలు ఎంచుకోకుండా క్రీడలపై ఆసక్తి చూపి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. యువత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు రక్తదాన శిబిరం : జడ్పిటిసి

ప్రజాశక్తి - అవుకు



దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి జయంతి సందర్భంగా అవుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చల్లా భగీరథరెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం, సాయంత్రం క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చల్లా కార్యకర్తలు, అభిమానులు రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

లబ్ధిదారులు గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపిడిఒ సుబ్బారెడ్డి అన్నారు. హౌసింగ్ డే పురస్కరించుకొని శనివారం మండల అధికారుల బృందం నల్లగట్ల బీసీ కాలనీ లేఅవుట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే పేరాయి పల్లె, ఆర్ కృష్ణాపురం, బత్తలూరు, బాచేపల్లే గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ కమాల్ సాహెబ్, ఉపాధి ఏపీఓ గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర నాయక్, హౌసింగ్ ఏఈ నరసింహారావు, ఎలక్ట్రికల్ ఏఈ కంబగిరి, వర్క్ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లేఔట్ ను పరిశీలిస్తున్న అధికార బృందం


ఘనంగా వేసవి శిక్షణ ముగింపు ఉత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో ఐఎంఏ, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం 'కళాసాధన-2023 ముగింపు ఉత్సవం' శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణల నిర్వహణలో జరిగిన ఈ ముగింపు వేడుకలలో శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా, నంద్యాల పురపాలక చైర్మన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, విశ్రాంత ఇన్స్పెక్టర్ జనరల్ అబ్రహం లింకన్, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు అతిథులు జ్ఞాపికలు బహుకరించారు. శిక్షణ పొందిన బాలబాలికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రతి ఏటా ఇదే కార్యక్రమంలో నిర్వహించే రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రముఖ విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య వార్షిక పురస్కారాలను అతిథులు అందజేశారు. ఈ పురస్కారాలను గుర్రాల రామకృష్ణయ్య కుమారుడు డాక్టర్. గుర్రాల రవికృష్ణ గత 15 సంవత్సరాలుగా అందజేస్తున్నారు. బాలరత్న ప్రతిభ పురస్కారం సరయుకు, యువరత్న ప్రతిభా పురస్కారం జాజి ఒలివియా రత్నాలకు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా మాట్లాడుతూ నంద్యాలలో కళారంగ వైభవానికి, చిన్నారులలో కళల పట్ల ఆసక్తి పెంచి ప్రోత్సహిస్తున్న కళారాధన సాంస్కృతిక సంస్థ సేవలు నంద్యాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. నంద్యాల పురపాలక చైర్పర్సన్ మాట్లాడుతూ వేసవి సెలవులు వృధా కాకుండా నెల రోజులపాటు పిల్లలకు ఉచితంగా వివిధ కళల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఇది 22వ సంవత్సరమన్నారు. వీటికి సహకరిస్తున్న నంద్యాల వైద్యులకు, పట్టణ ప్రముఖులకి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ దస్తగిరి రెడ్డి, ఇతర పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ పిల్లలకు కళల పట్ల ఆసక్తిని పెంచడం అవసరమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడి తట్టుకుని ప్రశాంతంగా, మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు, క్రీడల పట్ల ఆసక్తి కలిగి పాల్గొనడం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన బాలబాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, శాస్త్రీయ ఆధునిక గానాలాపన, కరాటే, తైక్వాండో ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో కళారాధన నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, శ్రీకాంత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్, కోశాధికారి రత్నకుమార్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


ముగింపు ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

యువతకు ఆదర్శం నెహ్రూ : కాంగ్రెస్

ప్రజాశక్తి - నంద్యాల

స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మొదటి ప్రధాని, పంచవర్ష ప్రణాళికలు, అలీనోద్యమ రూపశిల్పి జవహర్ లాల్ నెహ్రూ నేటి యువతకు ఆదర్శనీయుడని కాంగ్రెస్ పార్టీ నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతల మోహన్ రావు తెలిపారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ 59వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఈ దేశ భవిష్యత్తు కోసం సొంత ఆస్తులు అమ్మి కంపెనీలను నెలకొల్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేనని, ఈ విధానం లేకపోతే భారతదేశం కూడా మరో మయన్మార్‌లా తయారై ఉండేదని అన్నారు. సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూ ఆకాంక్షించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరాటే బాలకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్టీసీ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు పసుపుల అజయ్ కుమార్, ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు మా భాష, మైనారిటీ నాయకులు చాబోలి సలాం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శివరాం రెడ్డి, రత్నమయ, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకుడు మస్తాన్ ఖాన్, షేక్ హుస్సేన్, ఫక్రు, బాషా, సమీర్, ఖాజాతో పాటు దాదాపు 50 ముస్లిం కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలోకి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో శనివారం చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. అలాగే భువనేశ్వర్ రెడ్డి ఆధ్వరంలో తొప్పేల శీను, పుట్ట సుంకప్ప వర్గీయులు, బోర మల్లి ఆధ్వర్యంలో షేక్షావలి సంబంధీకులు, రాజ మురళి ఆధ్వర్యంలో వాల్మీకులు, బోరెడ్డి రాము ఆధ్వరంలో బెస్తలు దాదాపు 350 కుటుంబాలు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం హజ్‌కు వెళ్లే యాత్రికులకు ప్రభుత్వం ఒక్కక్కరికి 80 వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీట్ చైర్మన్ శ్రీరాములు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మెన్ రాజా నారాయణ మూర్తి, మాజీ జడ్పీటీసీ దిలీఫ్ చక్రవర్తి, పట్టణ ఉపసర్పంచి భువనేశ్వర్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ బోరెడ్డి రాము, రాజమురళి, కృష్ణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, సాగర్, చిన్న రామాంజి, వి.శీను, విగ్గు, స్టార్ ఫ్రెండ్స్, పెద్దిరాజు, అంజి పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో వైసిపిలోకి చేరుతున్న ముస్లిం మైనారిటీ నాయకుడు మస్తాన్ ఖాన్ తదితరులు

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు

ప్రజాశక్తి - రుద్రవరం

నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని చలమ రేంజి పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. శనివారం సిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లె గ్రామంలో చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ నాగపుత్రతో కలిసి పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 'పర్యావరణ కోసం జీవనశైలి'లో భాగంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని, కొళాయిల వద్ద నీటిని వృధా చేస్తూ, నిలువ చేయరాదని, పగటిపూట కరెంటును వృధా చేయరాదని వివరించారు. ఇంటింటికి కనీసం ఒక మొక్కను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.


పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు దుకాణాలను సీజ్ చేస్తామని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని విత్తన దుకాణాలను అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. డోన్ ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి స్వప్నిక ఇతర సిబ్బందితో కలిసి నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో ఉన్న పలు విత్తన దుకాణాలు సాయి ఆగ్రో ఏజెన్సీ, సాయి పూజిత, కిరణ్ హైబ్రిడ్ సీడ్స్, విజయలక్ష్మి సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో విత్తన అమ్మకాలకు సంబంధించి రిజిస్టర్లను, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. దుకాణాలలో విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరలకు విత్తనాలమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, లూజ్ విత్తనాలు కొనవద్దని సూచించారు.


రికార్డులను పరిశీలిస్తున్న తనిఖీ అధికారులు

దోమల నివారణతోనే వ్యాధులు దూరం

- జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు

ప్రజాశక్తి - రుద్రవరం : దోమల నివారణతోనే వ్యాధులను దూరం చేయవచ్చని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తెలిపారు. శనివారం రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్‌ను, రికార్డులను పరిశీలించారు. కొన్ని రికార్డులు సరిగా లేకపోవడంతో వాటిని రాయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగు ,చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు, లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉండేందుకు ఇంటిలో ఉన్న నీటి నిల్వలు తొలగించి వారానికి ఒకసారి డ్రైడే పాటించాలన్నారు. దోమల లార్వాను, సిపాను చంపడం వల్ల పెద్ద దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వరప్రసాద్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు

రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలం అబ్బీపురం, తిమ్మాపురం గ్రామాలలో కౌలు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం అబ్బీపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడిపై జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శవ్వా శరభారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలను తీసుకోవాలని చెప్పారు. ఈ పత్రం ద్వారా ప్రభుత్వ రాయితీ పథకాలను, లబ్ధిని పొందవచ్చన్నారు. సర్పంచి శవ్వ శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలు సాగు చేయాలని, తద్వారా మానవాళి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు సురేంద్రా రెడ్డి, రిజ్వానా, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మహానాడు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజమహేంద్రవరంలో విశ్వవిఖ్యాత, నటసార్వ భౌమ నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన మహానాడు వేడుకల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వేదికపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, డోన్ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డిలు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. **మహానంది :** మహానాడు కార్యక్రమంలో మహానంది మండలానికి చెందిన టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డితో మండల రాజకీయ పరిస్థితులపై చర్చించారు. టిడిపి మండల అధ్యక్షులు ఉల్లి మధు, మండల యువ నాయకులు క్రాంతి యాదవ్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మహానాడు కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పాములపాడు మండల నాయకులు హరినాథ్ రెడ్డి, శేఖర్, గోవిందు, బానముక్కల రాము, బండ్లమూరి శ్రీరాములు, జూపాడుబంగ్లా మండల నాయకులు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మహానాడులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి నడవడిక, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని కె.మద్దమ్మ సూచించారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని పగిడ్యాల గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా చిన్నతనం నుంచి మంచి అలవాట్లు, మంచి నడవడిక అలవరుచు కున్నప్పుడే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మంచి అలవాట్లు అలవర్చు కోవడం వలన సమాజంలో మంచి గుర్తింపు, భవిష్యత్తు ఉంటుందన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులవుతారని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** విద్యార్థులకు విద్యా బోధనలో పుస్తకాలే కీలకమని గ్రంథాలయ అధికారి రాఘవరెడ్డి పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులతో పుస్తక పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ నిత్య జీవితంలో మనకి అత్యంత అవసరమైన వాటిలో పుస్తకం ఒకటని, అక్షర జ్ఞానం పుస్తకాల వల్లే లభిస్తుందన్నారు. ఇంటర్నెట్ యుగం రాకముందు దిన, వార, పక్ష, మాస, త్రైమాసిక పత్రికలు ఎన్నో వచ్చేవన్నారు. మహా పురుషుల జీవిత చరిత్రలు, కవితా సంకలనాలు, కథల పుస్తకాలు, నవలలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు, విమర్శనాత్మక పుస్తకాలు, గ్రంథాలు వంటివి ఉండేవన్నారు. విచక్షణా జ్ఞానాన్ని, సంస్కారాన్ని పెంపొందించేవి పుస్తకాలే అన్నారు. పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మహానంది :** విద్యార్థులకు అక్షరజ్ఞానం పుస్తకాల వల్ల లభిస్తుందనిగణితం టీచర్ వి.జనార్దన్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఎం.తిమ్మాపురం గ్రామంలోని గ్రంథాలయం వేసవి శిక్షణ శిబిరంలో ఆయన విద్యార్థినీ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో లెక్కలు ఏ విధంగా చేయాలో వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.రవిరాజ్, చంద్రమౌళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథాలయ అధికారి అరుణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉదయం 9 నుండి 12 వరకు, అలాగే సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు విద్యార్థులకు క్విజ్ పోటీలు, వైజ్ఞానిక సాంకేతిక అంశాలకు సంబంధించి ఉపాధ్యాయులచే బోధన, నీతి కథలు విద్యార్థులకు ప్రశ్న పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ అధికారి అరుణ మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


పగిడ్యాల : వార్తాపత్రికలు చదువుతున్న విద్యార్థులు


ఆళ్లగడ్డ : విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్ద అనంతాపురంలో వైద్య సేవలు

ప్రజాశక్తి - ఆత్మకురు : ఆత్మకూరు మండలం బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద అనంతాపురం గ్రామాన్నిశనివారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు సందర్శించారు. వైద్యాధికారి డా.పవన్ కుమార్ రక్తపోటు, మధుమేహ రోగులకు పరీక్షలు జరిపి నెల రోజులకు సరిపడే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌పిహెచ్ అహమ్మద్, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, ఇందిర, డేటా ఎంట్రీ ఆపరేటర్ రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - బనగానపల్లె : మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణను ఇవ్వనున్నట్లు లావణ్య మహిళా మండలి అధ్యక్షురాలు రోజా రమణి శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కంకర రెడ్డి కాంప్లెక్స్‌లో లావణ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్స్ వారి సహకారంతో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు మహిళలకు 45 రోజులపాటు కుట్టు శిక్షణ ఉదయం ఒక బ్యాచ్, మధ్యాహ్నం మరో బ్యాచ్‌లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ నుండి అప్లికేషన్లను ఇవ్వనున్నారని, వివరాలకు 9885 769774 సంప్రదించాలని కోరారు.

29, 30న చౌడేశ్వరీమాత జ్యోతుల ఉత్సవం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరులో వెలసిన చౌడేశ్వరి మాత జ్యోతి ఉత్సవాలు ఈ నెల 29, 30న నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు, తొగట వీర క్షత్రియులు శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో తొగట వీర క్షత్రియుల ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీ నుండి, గ్రామచావిడి నుండి అమ్మవారి జ్యోతులు ప్రారంభమై అత్యంత వైభవంగా మేళతాళాలతో తొగట వీర క్షత్రియుల రక్త తర్పణాలతో పురవీధుల గుండా అమ్మవారి దేవస్థానం చేరుకుంటారని చెప్పారు. ఈ మహోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఈ ఉత్సవాలకు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, గ్రామీణ పారిశుధ్య శాఖ అధికారులు సహకరించాలని కోరారు.

నిత్యాన్నదానానికి బియ్యం విరాళం

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి 500 కిలోల బియ్యంను భక్తులు శనివారం విరాళంగా అందజేశారు. మహానంది మండలం అబ్బీపురం గ్రామ మాజీ సర్పంచి చింతకుంట్ల నాగ లక్ష్మమ్మ, బాలిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు చింతకుంట్ల చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీనాథరెడ్డిలు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డికి బియ్యం అందజేశారు. దాతలను ఇఒ శేష వస్త్రాంతో సత్కరించి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.


కౌన్సిల్ సమావేశ దృశ్యం

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని కమిషనర్ కౌన్సిలర్లకు తెలియజేసినప్పటికీ సభ్యులు హాజరు కాలేదు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్ హుస్సేన్ భాషతో పాటు తక్కువ మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. దీంతో సమావేశం నిర్వహించలేకపోతున్నామని కమిషనర్ తెలిపారు.

సమన్వయంతో పని చేయాలి : ఆళ్లగడ్డ మున్సిపాలిటీలోని అధికారులు, సచివాలయ అధికార సిబ్బంది సమన్వయంతో అందరూ కలిసి పనిచేయాలని చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి సూచించారు. అందరూ కలిసికట్టుగా పని చేయడం వలన మున్సిపాలిటీ అభివృద్ధి అవుతుందని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

బాధితురాలిని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - పాములపాడు : మండలంలోని చెలిమిల్ల గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు, ధాన్యం, నగదు కాలి బూడిదై నష్టపోయిన వెంకట లక్ష్మమ్మకు రూ. 5 లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి స్వామన్న, నాయకులు హనుమంతు, బాల యేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చెలిమిల్ల గ్రామంలోని బాధితురాలి గృహాన్ని సిపిఎం నాయకులు సందర్శించి షార్ట్ సర్క్యూట్‌కు కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ లక్ష్మమ్మ పేదరాలని, గ్రామ సచివాలయానికి సమీపంలో ఉన్నప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న నాయకులు